మన మీ.. వార్త

ప్రతి అక్షరం... ప్రజల కోసం

TGBIL/25/A0512

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం
30 సెప్టెంబర్ 2026

పేజీలు : 4

@mvaartanews

www.mivaartanews.com


# వనజీవి రామయ్య సతీమణి జానకమ్మకు రూ. 50,000 ఆర్థిక సాయం అందజేత.

- జనసేన పార్టీ తెలంగాణా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, వరంగల్, ఖమ్మం,నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ జనసేన పార్టీ అభ్యర్థి డా. గడల శ్రీనివాసరావు.

ఖమ్మం సెప్టెంబర్ 29 మీ వార్త ప్రతినిధి:

పర్యావరణ పరిరక్షణ కోసం కోట్లాది మొక్కలు నాటి దేశవ్యాప్తంగా ఖమ్మం జిల్లా ఖ్యాతిని చాటిచెప్పిన పద్మశ్రీ పురస్కార గ్రహీత, స్వర్గీయ వనజీవి రామయ్య కుటుంబానికి అండగా ఉంటామని ఇచ్చిన మాట ప్రకారం, ఆయన సతీమణి జానకమ్మ గారికి ఈరోజు రూ. 50,000 ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ గడల శ్రీనివాసరావు మాట్లాడుతూ జీవితాంతం సమాజం కోసం నిస్వార్థ సేవలు అందించిన వనజీవి రామయ్య జ్ఞాపకాలను సజీవంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ఇటీవల ఖమ్మం ఎంబీ గార్డెన్స్‌లో నిర్వహించిన జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర శంఖారావం బహిరంగ సభా ప్రాంగణానికి వనజీవి రామయ్య ప్రాంగణంగా



నామకరణం చేసి సముచిత రీతిలో గౌరవించుకున్నామని గుర్తుచేశారు. అలాగే ఆయన సేవలను చిరస్మరణీయం చేసేలా ఖమ్మం నగరంలోని ప్రతిష్టాత్మక కేబుల్ బ్రిడ్జికి ప్రభుత్వం తక్షణమే వనజీవి రామయ్య వారధిగా నామకరణం చేయాలని డిమాండ్ చేశారు. దీంతోపాటు గతంలో వనజీవి రామయ్య కి అందుతున్న ప్రభుత్వ ప్రోత్సాహకాన్ని, ఆయన మరణించిన నాటి నుండి ఆయన సతీమణి జానకమ్మ కి నిరంతరాయంగా అందేలా సంబంధిత శాఖ అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జనసేన పార్టీ తరఫున విజ్ఞప్తి చేశారు. రామయ్య కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. దీంతోపాటు ఖమ్మం నగరంలోని ప్రతిష్టాత్మక కేబుల్ బ్రిడ్జికి ప్రభుత్వం తక్షణమే వనజీవి రామయ్య వారధిగా నామకరణం చేయాలని, ఒకవేళ ప్రభుత్వం కేబుల్ బ్రిడ్జికి రామయ్య పేరు పెట్టకపోతే రానున్న కాలంలో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా భారీ ఉద్యమం చేపడతామని డా. గడల శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాము యాదవ్, మిరియాల రామకృష్ణ, బండి నరేష్, ఖమ్మం జిల్లా నాయకులు యాసంనేని అజయ్ కృష్ణ, సాయి కృష్ణ,ఉత్తంకుమార్, మణికంఠ, రమణ కుమార్, కళ్యాణ్, వనజీవి రామయ్య గారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం పకడ్బందీగా అమలు చేయాలి.





- ఆసుపత్రుల్లో పార్కింగ్, ఇతర ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి.
- అదనపు కలెక్టర్ శ్రీజ.

ఖమ్మం సెప్టెంబర్ 29 మీ వార్త ప్రతినిధి:

క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ రిజిస్ట్రేషన్ అండ్ రెగ్యులేషన్ చట్టం--2010ను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, వైద్య సేవలందించే సంస్థలు నిర్దేశిత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లో క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ యాక్ట్--2010 క్రింద జిల్లా స్థాయి అప్రోప్రియట్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. రామారావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లాలో క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం అమలు, రిజిస్ట్రేషన్లు, రెన్యువల్స్, తనిఖీలు, ఆసుపత్రులు, క్లినిక్స్, డయాగ్నస్టిక్ కేంద్రాల స్థితిగతులపై కమిటీ సమీక్షించింది.పెండింగ్ రిజిస్ట్రేషన్లు, రెన్యువల్స్ పూర్తి చేయాలి జిల్లాలో పర్మినెంట్ రిజిస్ట్రేషన్, పర్మినెంట్ రిజిస్ట్రేషన్ రెన్యువల్‌కు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను పరిశీలించిన అదనపు కలెక్టర్, ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న ఆసుపత్రుల పర్మినెంట్ రిజిస్ట్రేషన్, రెన్యువల్ ప్రక్రియను వచ్చే నెలలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రిజిస్ట్రేషన్, రెన్యువల్ ప్రక్రియలో నిబంధనలు, కనీస ప్రమాణాలు, అవసరమైన అనుమతులను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.పార్కింగ్ విషయంలో ఆసుపత్రుల వర్గీకరణ ఆసుపత్రులకు అనుమతులు ఇచ్చే సమయంలో పార్కింగ్ సౌకర్యాన్ని పరిశీలించాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఆసుపత్రుల్లో పార్కింగ్ సదుపాయంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఆదేశించారు. అదే సమయంలో 10 పడకల లోపు ఉన్న నర్సింగ్ హోమ్‌ల విషయంలో పార్కింగ్ అంశాన్ని అనవసరంగా ప్రతిబంధకంగా మార్చకుండా, నిబంధనలకు అనుగుణంగా వాటిని వర్గీకరించి, అర్హత ఉన్న అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. జిల్లాలో ఇప్పటికే 16 డయాగ్నస్టిక్ కేంద్రాలను తనిఖీ చేయగా, పలు లోపాలు గుర్తించినట్లు అధికారులు కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో ఆయా సంస్థలకు నోటీసులు జారీ చేసి, గుర్తించిన లోపాలను నిర్దేశిత గడువులోగా సరిదిద్దుకునేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. లోపాలను సరిదిద్దని సంస్థలకు రిజిస్ట్రేషన్ ఇవ్వకూడదని, గడువు అనంతరం కూడా నిబంధనలు పాటించని సంస్థలపై క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం ప్రకారం సంస్థలను సీజ్ చేసి చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. 2026 జూలై 27 నుంచి ఇప్పటి వరకు ప్రొవిజనల్ రిజిస్ట్రేషన్‌కు సంబంధించి 29 దరఖాస్తులు అందగా, 20 ప్రొవిజనల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు జారీ చేసినట్లు, 9 దరఖాస్తులు ప్రక్రియలో ఉన్నట్లు సమావేశంలో తెలిపారు. పర్మినెంట్ రెన్యువల్ పర్మినెంట్ రిజిస్ట్రేషన్‌కు సంబంధించి 52 దరఖాస్తులు అందగా,16 దరఖాస్తులు ప్రక్రియలో ఉన్నట్లు, 24 దరఖాస్తులను ట్రాఫిక్ క్లియరెన్స్ కోసం ఖమ్మం పోలీస్ కమిషనర్ కార్యాలయానికి పంపినట్లు వివరించారు. ట్రాఫిక్ అంశం కారణంగా 3 దరఖాస్తులకు సిఫార్సు చేయలేదని అధికారులు తెలిపారు. నిబంధనల ఉల్లంఘనలపై చర్యలు క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం ప్రకారం వైద్య సంస్థలు రిజిస్ట్రేషన్, మౌళిక సదుపాయాలు, సిబ్బంది, పరికరాలు, రికార్డుల నిర్వహణ తదితర కనీస ప్రమాణాలను పాటించేలా నిరంతరం పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ సూచించారు. నిబంధనలను ఉల్లంఘించే సంస్థలకు ముందుగా నోటీసులు జారీ చేసి, నిర్దేశిత గడువులోగా లోపాలను సరిదిద్దుకునే అవకాశం కల్పించాలని, గడువు అనంతరం కూడా నిబంధనలు పాటించని సంస్థలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం అమలును మరింత పటిష్టం చేసి, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా. నరేందర్, కమిటీ సభ్యులు, సంబంధిత వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో దళిత--ఆదివాసీ ఆత్మగౌరవ సమావేశంలో ఎమ్మెల్యే జారె.

**అశ్వరావుపేట సెప్టెంబర్ 29 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:** న్యూఢిల్లీ దళిత ఆదివాసీ వర్గాల ఆత్మగౌరవం సమానత్వం సామాజిక న్యాయం కోసం నిర్వహించిన దళిత్ ఆదివాసీ సెల్ఫ్-రెస్పెక్ట్ మీటింగ్ లో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియా మావలంకర్ హాల్‌లో ఈ సమావేశం జరిగింది. కాంగ్రెస్ ఎస్సీ ఎస్టీ ఎంపీల ఫోరం ఏఐసీసీకి చెందిన ఎస్సీ విభాగం ఆదివాసీ కాంగ్రెస్‌ల సహకారంతో ఈ సమావేశాన్ని నిర్వహించారు. దేశవ్యాప్తంగా దళిత ఆదివాసీ వర్గాలు ఎదుర్కొంటున్న వివక్ష సామాజిక అసమానతలు ఆత్మగౌరవానికి సంబంధించిన అంశాలపై సమావేశంలో చర్చించారు. దళితులు ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన ఆత్మగౌరవం గౌరవం, సమానత్వం స్వేచ్ఛ వంటి హక్కులను పరిరక్షించేందుకు ప్రజాప్రతినిధులు మరింత బాధ్యతతో పనిచేయాల్సిన అవసరంపై సమావేశంలో చర్చ జరిగినట్లు కాంగ్రెస్ వెల్లడించింది అలాగే దేశంలో ఎస్సీ, ఎస్టీ, వర్గాలకు రక్షణగా ఉన్న చట్టాల అమలు భవిష్యత్తులో వివక్షకు సంబంధించిన ఘటనలను నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కూడా చర్చించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ




పాల్గొని దళిత ఆదివాసీ వర్గాల హక్కులు ఆత్మగౌరవం సామాజిక న్యాయానికి సంబంధించిన అంశాలపై జరిగిన చర్చల్లో భాగస్వామ్యమయ్యారు ఢిల్లీలో జరిగిన ఈ జాతీయ స్థాయి సమావేశంలో పాల్గొనడం ద్వారా రాష్ట్రంలోని గిరిజన దళిత వర్గాలకు సంబంధించిన సమస్యలను విస్తృత స్థాయిలో ప్రస్తావించే అవకాశం కలిగిందని ఎమ్మెల్యే కార్యాలయం తెలిపింది.

## ఈ నెల 1న జాబ్ మేళా.
## జిల్లా ఉపాధి అధికారిణి మాధవి.

ఖమ్మం సెప్టెంబర్ 29 మీ వార్త ప్రతినిధి:

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేటు రంగంలో ఉద్యోగాలు కల్పించేందుకు అక్టోబర్ 1న జాబ్ మేళానిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఎన్. మాధవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉద్యోగ మేళా స్థానిక టీటీడీసీ హవేలీ రెస్టారెంట్ ఎదురుగా లో చేపడుతున్నట్లు అన్నారు. ఫ్లిప్కార్ట్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థలో ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ ఒ డెలివరీ ఎగ్జిక్యూటివ్ పోస్టుల భర్తీకి ఎంపికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొత్తం ఖాళీలు 20 వున్నట్లు, విద్యార్హత ఎస్సెస్సి పదో తరగతి ఉత్తీర్ణత లేదా ఆపైన ఉండాలని, వయస్సు 18 నుండి 40 సంవత్సరాల మధ్య ఉన్న పురుషులు మహిళలు అర్హులని, జీతం నెలకు 17,000 రూపాయలు ఇన్సెంటివ్‌లు ఇవ్వబడతాయని ఉపాధి అధికారిణి అన్నారు. అభ్యర్థులకు తప్పనిసరిగా ద్విచక్ర వాహనం బైక్ ఉండాలని, ఖాళీలు ఖమ్మంలోనే ఉంటాయని, అర్హత, ఆసక్తి ఉన్న ఉమ్మడి ఖమ్మం జిల్లా నిరుద్యోగ యువతీ యువకులు తమ విద్యా అర్హతల సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో అక్టోబర్ 1 న గురువారం ఉదయం 10.00 గంటలకు టీటీడీసీ వద్ద జరిగే జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## చిన్నారులే వక్తలు.తల్లిదండ్రులే ప్రేక్షకులు.

- నారాయణ స్కూల్- సత్తుపల్లిలో ఘనంగా ప్రీ ప్రైమరీ స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ (స్ ల్ సి).

సత్తుపల్లి సెప్టెంబర్ 29 మీ వార్త అర్ సి:

నారాయణ స్కూల్- సత్తుపల్లిలో పి పి -1,పి పి -2 విద్యార్థుల కోసం స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ (స్ ల్ సి ) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులే వక్తలుగా, తల్లిదండ్రులే ప్రేక్షకులుగా పాల్గొని, విద్యార్థులు తమ ప్రతిభను ఎంతో ఉత్సాహంగా ప్రదర్శించారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు మరియు వేదికపై మాట్లాడే సామర్థ్యాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని







పాఠశాల ప్రిన్సిపాల్ రామ్మూర్తి తెలిపారు. విద్యార్థులు తాము నేర్చుకున్న అంశాలను తల్లిదండ్రుల సమక్షంలో స్వయంగా వివరించి, వివిధ కార్యకలాపాలు మరియు ప్రదర్శనల ద్వారా తమ ప్రతిభను చాటుకున్నారు. చిన్నారుల చురుకుదనం, ఆత్మవిశ్వాసం, మాట్లాడే తీరు తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికిఏ జి ఎం,రాంకీ హాజరై విద్యార్థుల ప్రతిభను ప్రత్యక్షంగా వీక్షించి, చిన్నారులను అభినందించారు. అలాగే ర్ ఐ క్రాంతి, కోఆర్డినేటర్ నీలిమ పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థులకు కేవలం పాఠ్యపుస్తక జ్ఞానమే కాకుండా, ఆత్మవిశ్వాసంతో తమ ప్రతిభను వ్యక్తపరచే అవకాశాలను కల్పించడం ద్వారా వారి సమగ్ర అభివృద్ధికి స్ ల్ సి, వంటి కార్యక్రమాలు దోహదపడుతున్నాయని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.

## ఆటో క్యాబ్ కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి.



కొత్తగూడెం సెప్టెంబర్ 29 వార్త ఆర్ సి:

మంగళవారం కొత్తగూడెం లోని ఆర్ టీ ఒ కార్యాలయం లోని డి టీ ఒ భూషిత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన సిపిఐ రాష్ట్ర నాయకులు మా కార్మికుల తరపున మీకు శుభాభినందనలు తెలియజేస్తున్నాము. మా పరిధిలోని కార్మికులు (ఆటో/క్యాబ్/రవాణా కార్మికులు) ఎదుర్కొంటున్న కొన్ని ముఖ్యమైన సమస్యలను మీ దృష్టికి తీసుకురావడానికి మిమ్మల్ని మర్యాదపూర్వకంగా కలవడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు మా కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు: ఆటో/క్యాబ్ కార్మికుల సంక్షేమ బోర్డు లేదా ప్రమాద బీమా సౌకర్యం కల్పించడం). అహర్నిశలు శ్రమిస్తూ ప్రజా రవాణాలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికుల సంక్షేమాన్ని మరియు వారి కుటుంబాల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకుని, ఈ సమస్యల పరిష్కారానికి మీ వంతు చొరవ చూపగలరని ఆశిస్తున్నాము. మా సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి, సానుకూల నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తూ, ధన్యవాదాలు. ఈ కార్యక్రమం లో సిపిఐ నాయుకులు కంచర్ల జమలయ్య, సలిగంటి శ్రీనివాస్, మహిళా సమైక్య నాయకురాలు ఎస్కే షాహిన్, మోటార్ ఇన్స్పెక్టర్ మనోహర్, ఎస్ సి సి ఎల్ లైయసన్ ఆఫీసర్ కల్వల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మామిడిగూడెంలో వైద్య శిబిరం.

వైద్యాధికారి డాక్టర్ సందీప్ ఆధ్వర్యంలో.

సెప్టెంబర్ 29 మీ వార్త ప్రతినిధి:





సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మామిడిగూడెం గ్రామంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ సందీప్ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరానికి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలు పొందారు. శిబిరంలో మొత్తం 72 మందికి సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు. జలుబు, దగ్గు వంటి అనారోగ్య సమస్యలతో వచ్చిన వారికి వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులు అందజేశారు. జ్వరం ఉన్న ముగ్గురికి రక్త పరీక్షలు నిర్వహించి, రక్త నమూనాలు సేకరించారు. జ్వరం ఉన్న వారికి అవసరమైన మందులను అందించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది గ్రామస్తులకు పలు ఆరోగ్య సూచనలు చేశారు. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, భోజనం చేసే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. ఆరోగ్యపరమైన ఏవైనా ఇబ్బందులు తలెత్తిన వెంటనే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో వైద్యాధికారి డాక్టర్ సందీప్, మధ్యస్థ స్థాయి ఆరోగ్య కార్యకర్త పి. పార్వతి, ఆరోగ్య సహాయకుడు టి. వేణు, ఆశా కార్యకర్త రాధతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పట్టభద్రులు ఓటును నమోదు చేసుకోండి.

- ఫారం 18 ద్వారా దరఖాస్తు చేయాలి: ఎమ్మార్వో వెంకటేశ్వర్లు.

కారేపల్లి సెప్టెంబర్ 29 మీ వార్త ప్రతినిధి:



వరంగల్-ఖమ్మం నల్గొండపట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియ కొనసాగుతోందని సింగరేణి మండల తాసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు తెలిపారు. మండల రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నవంబర్ ఒకటవ తేదీ 2026 నాటికి గత మూడు సంవత్సరాల ముందు, అంటే నవంబర్ ఒకటి 2023వ సంవత్సరం నాటికి డిగ్రీ లేదా దానికి సమానమైన విద్యార్హత కలిగిన వారు పట్టభద్రుల ఓటరుగా నమోదు చేసుకునేందుకు అర్హులని పేర్కొన్నారు. గత 2024 పట్టభద్రుల ఓటర్ల జాబితాలో ఇప్పటికే నమోదై ఉన్నవారు సైతం ఫారం-18 ద్వారా కొత్తగా ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తాసీల్దార్ కోరారు.

## విద్యార్థుల మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన జిల్లా సంక్షేమ అధికారి.

కారేపల్లి సెప్టెంబర్ 29 మీ వార్త ప్రతినిధి:



కారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నభోజన పథకం అమలును జిల్లా సంక్షేమ అధికారి మంగళవారం తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యత, వంటశాల పరిశుభ్రత



తదితర అంశాలను పరిశీలించారు. వంట నిర్వాహకులు పరిశుభ్రత పాటించాలని, చేతులకు గ్లాజులు ఉపయోగించి వంట చేసి విద్యార్థులకు వడ్డించాలని సూచించారు. అనంతరం పాఠశాలలోని తరగతి గదులు, మరుగుదొడ్లను పరిశీలించారు. తరగతి గదుల సీలింగ్ మరమ్మతులు చేపట్టడంతో పాటు మరుగుదొడ్లకు అవసరమైన మరమ్మతులు చేయించాలని, విద్యార్థుల భద్రత దృష్ట్యా పాఠశాలకు ప్రహరీ ఏర్పాటు చేయాలని ప్రధానోపాధ్యాయుడు సల్మాన్ రాజ్ డిడబ్ల్యూఓకు వినతిపత్రం ద్వారా కోరారు. సమస్యలను పరిశీలించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. ఆమె వెంట కామేపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సీడీపీవో కె.ఉమా, సూపర్వైజర్ సత్య శీలా, విజయలక్ష్మి, ప్రధానోపాధ్యాయుడు సల్మాన్ రాజ్ ఉన్నారు.

## కాంగ్రెస్ నాయకులు నంబూరి రామారావు ను పరామర్శించిన నాయకులు..

నేలకొండపల్లి సెప్టెంబర్: 29 మీ వార్త ఆర్ సి





నేలకొండపల్లి మండలం లోని రాయగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నంబూరి రామారావు గత నాలుగు రోజులుగా జ్వరం తో బాధపడుతూ చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వెళ్లి నంబూరి రామారావు ను పరామర్శించారు. ఆయన నివాసం రాయగూడెం లో పరామర్శించారు. ఆరోగ్య క్షేమాన్ని అడిగి తెలుసుకున్నారు ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారు నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్, మాజీ సర్పంచ్ మస్తాన్, నరేంద్ర, బోయిన బ్రహ్మం, బోయిన లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ శాఖ సూచనల మేరకు ప్రత్యామ్నాయ పంటలు.

- గణనీయంగా తగ్గిన వరి సాగు విస్తీర్ణం.
- ఖరీఫ్ సీజన్లో రైతుల ఖాతాల్లో 22 కోట్ల 47 లక్షలు

మండల వ్యవసాయ అధికారి.

- సమావేశానికి హాజరుకాని అధికారులపై జిల్లా అధికారులకు నివేదిక: ఎంపీడీవో.

కారేపల్లి సెప్టెంబర్ 29 మీ వార్త ప్రతినిధి:







సింగరేణి మండలంలో రైతులు రాబోయే యాసంగి సీజన్లో వ్యవసాయ శాఖ సూచనల మేరకు ప్రత్యామ్నాయ పంటగా పెసర జొన్న పంటలు సాగు చేయాలని తెలుపుతూ ఖరీఫ్ సీజన్లో మండల వ్యాప్తంగా వరి పంట సాగు విస్తీర్ణం తగ్గిందని మండల వ్యవసాయ అధికారి బట్టు అశోక్ వ్యవసాయ శాఖ నివేదికలో తెలిపారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బానోత్ పద్మ అధ్యక్షతన మండల ప్రత్యేక అధికారి జిల్లా సంక్షేమ అధికారిని ప్రమీల పర్యవేక్షణలో మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్ష సమావేశానికి హాజరుకాని వివిధ శాఖల సిబ్బందిపై జిల్లా అధికారులకు నివేదిక అందజేస్తామని ఎంపీడీవో అన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకెళ్తే సంబంధిత శాఖలకు సంబంధించి వివరాలను తెలుసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రజలకు జవాబుదారితనంగా ప్రతి శాఖ సిబ్బంది ఉండాలన్నారు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సంబంధించి నూతనంగా అక్టోబర్ నెలలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాన్ని అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ శాఖకు సంబంధించి ఏవో నివేదిక తెలుపుతూ సింగరేణి మండల వ్యాప్తంగా ఖరీఫ్ సీజన్లో వరి పంట 3605 ఎకరాల్లోనూ పత్తి పంట 18 వేల ఎకరాలు మిర్చి 7 ఎకరాల్లో రైతులు సాగు చేస్తున్నట్లు తెలిపారు. మండలంలో రైతు బీమా కింద 54 మంది రైతుల కుటుంబాలకు రెండు కోట్ల 70 లక్షల రూపాయలు ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు అదేవిధంగా రైతు భరోసా కింద 14340 మంది రైతుల ఖాతాల్లో 22 కోట్ల 47 లక్షల 300 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం జమ చేసినట్టు తెలిపారు. కాగా మండల విద్యాశాఖ అధికారి జయరాజ్ విద్యాశాఖ సంబంధించి మాట్లాడుతూ వివిధ పాఠశాలల్లో అమ్మ మొక్క పథకం కింద ఇప్పటివరకు పదివేల మొక్కలు నాటినట్లు తెలిపారు మండల వ్యాప్తంగా పాఠశాలలకు ప్రభుత్వం అందించిన దుస్తులు షూస్ అందజేసినట్టు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఏఈ మాట్లాడుతూ వ్యాప్తంగా 700 ఇందిరా పిల్ల నిర్మాణాల్లో 496 మంది లబ్ధిదారులు గృహప్రవేశం తెలిపారు. బేస్పేట్ లెవెల్ లో 30 స్లాబ్ లెవెల్ లో 32 ఉన్నట్లు తెలిపారు. సింగరేణి ఎమ్మార్వో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నవంబర్ ఒకటవ తేదీ 2026 నాటికి గత మూడు సంవత్సరాల ముందు, అంటే నవంబర్ ఒకటి 2023వ సంవత్సరం నాటికి డిగ్రీ లేదా దానికి సమానమైన విద్యార్హత కలిగిన వారు పట్టభద్రుల ఓటరుగా నమోదు చేసుకునేందుకు అర్హులని పేర్కొన్నారు. గత 2024 పట్టభద్రుల ఓటర్ల జాబితాలో ఇప్పటికే నమోదై ఉన్నవారు సైతం ఫారం-18 ద్వారా కొత్తగా ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తాసీల్దార్ కోరారు. ఈ సమావేశంలో ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్, ఏపిఎం పి వెంకటేశ్వర్లు, సిడిపిఓ ఉమ, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు రంజిత్ కుమార్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మెడికల్ బోర్డు నిర్వాహణలో ప్రభుత్వ వైఫల్యం.

- కారుణ్య నియామకాలకు గండి కొట్టిన యాజమాన్యం.
- కార్మికులను సమ్మెకు ప్రేరేపించి యాజమాన్యంతో మూలాఖత్ యైన ఏఐటియుసి.
- మంద నరసింహారావు సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు.

కొత్తగూడెం సెప్టెంబర్ 29 మీ వార్త ఆర్ సి:




సింగరేణి లో మెడికల్ బోర్డులో అవినీతిని అరికడతామని చెప్పిన ప్రభుత్వం సంవత్సరకాలం పాటు బోర్డు నిర్వహించకుండా విజిలెన్స్ ఎంక్వైరీ పేరిట కాలయాపన చేసి కార్మిక కుటుంబాలకు అన్యాయం చేసిందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మంద నరసింహారావు పేర్కొన్నారు. కొత్తగూడెం బ్రాంచి కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన నరసింహారావు మాట్లాడుతూ సింగరేణి మెడికల్ బోర్డు అవినీతి పై ప్రక్షాళన చేస్తామని అసెంబ్లీ సాక్షిగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మంత్రి వర్యులు చెప్పిన మాటలు సంవత్సర కాలం పాటు బోర్డు నిర్వాహణ కాలయాపనతో సింగరేణి కార్మికుల కుటుంబాలలో తీవ్రమైన ఆందోళనకు గురై ప్రభుత్వం పై విమర్శలు లేవనెత్తారని ఆరోపించారు. ఈ సందర్భంగా గత మూడు నెలలుగా బోర్డు నిర్వహించాలని ఆదేశించిన భట్టీ తూతూ మంత్రంగా బోర్డు కు అప్లై చేసుకున్న వారిలో నెలకు 120 మందిని పిలిచి, హాజరైనా వారిలో 10 శాతం లోపు ఇన్వాలిడేషన్ చేసి, మరి కొందరిని పిట్ పర్ సేమ్ జాబ్, మరికొందరిని కార్పోరేట్ హై రిఫరల్ చేయడం, మరికొందరిని అన్ ఫిట్ పర్ అండర్ గ్రౌండ్ ఈ నిర్వాహణలో కార్మికులు తీవ్ర నిరాశకు గురౌతున్నారని అన్నారు. ఏఐటియుసి సమ్మె పిలుపు బాగోతం:- కార్మికుల సమస్యలపై యాజమాన్యం కు 24 డిమాండ్ లపై సమ్మె నోటీసు ఇచ్చి ఏ ఒక్కటి పరిష్కారం చేయకుండా యాజమాన్యం తో మూలఖాత్ యై సొంత ప్రయోజనాలకు మొగ్గు చూపి జేబులు నింపుకుని, చేతులు దులుపుకొని కార్మికులకు అన్యాయం చేసిందని ఆరోపించారు. కార్మికులు ఎంతో ఆశతో ఎదురుచూసిన డిమాండ్ లలో ఏ ఒక్కటి పరిష్కారం కాకపోవడంతో కార్మికులు తీవ్రంగా విమర్శించు తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం యాజమాన్యం కు ఆదేశించి ప్రతి నెల రెండు మెడికల్ బోర్డు లు నిర్వహించి ఇన్వాలిడేషన్ శాతం పెంచి కారుణ్య నియామకాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బ్రహ్మచారి, భూక్యా రమేష్, బ్రాంచి కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు వై. వెంకటేశ్వరరావు, శ్రీరామ్మూర్తి, కొత్తపల్లి రమేష్ బాబు, గడల నరసింహారావు, పి. వి. లక్ష్మీనారాయణ, కే. సమ్మయ్య, కరుణాకర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు కూలీల నినాదాల అమరుల త్యాగాల పాటల మధ్య అఖిల భారత రైతు కూలీ సంఘం 4వ జాతీయ మహాసభలు ప్రారంభం.

ఖమ్మం సెప్టెంబర్ 29 మీ వార్త ప్రతినిధి:

రైతు కూలీల హక్కుల కోసం పోరాటానికి నూతన దిశానిర్దేశం చేసేలా అఖిల భారత రైతు కూలీ సంఘం జాతీయ 4వ మహాసభలు. ఖమ్మంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. రైతు కూలీల నినాదాలు, అమరవీరుల త్యాగాలను స్మరించే నినాదాలు, విప్లవ గేయాల మధ్య మహాసభల ప్రాంగణం మార్మోగింది. మహాసభల ప్రారంభ సూచకంగా జెండాను ఆ సంస్థ జాతీయ అధ్యక్షుడు వేములపల్లి వెంకట్రామయ్య ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ విప్లవ గేయాన్ని ఆలపించారు. రైతాంగ, కూలీ ఉద్యమాల కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన మహాసభకు జాతీయ అధ్యక్షులు వేములపల్లి వెంకటరమణ అధ్యక్షత వహించారు. సభకు ఆహ్వాన సాంగ్ అధ్యక్షులు డాక్టర్ ఎం.ఎఫ్ గోపీనాథ్ ఆహ్వానం పలికారు. ఆయన మాట్లాడుతూ దేశంలో రైతులు, వ్యవసాయ కార్మికులు, పేదలు ఎదుర్కొంటున్న దోపిడీ, అణచివేతలకు వ్యతిరేకంగా విశాల ఐక్యతను నిర్మించడం నేటి ప్రధాన కర్తవ్యమని అన్నారు. రైతు కూలీలు తమ హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. భూమి, ఉపాధి, కూలి, సామాజిక గౌరవం వంటి సమస్యలతో పాటు కుల అణచివేతకు వ్యతిరేకంగా కూడా రైతు కూలీల ఐక్య ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. రైతు కూలీల ప్రాతినిధ్యం, అధికార సాధన కోసం పోరాడాలి. మహాసభలను ప్రారంభించిన ప్రొఫెసర్ మనోరంజన్ మహంతి2021లో మూడు వ్యవసాయ చట్టాలను ఉపసంహరించుకునేలా చేసిన రైతాంగ ఉద్యమం భారత ప్రజా ఉద్యమాల చరిత్రలో ఒక ముఖ్యమైన విజయాన్ని నమోదు చేసింది. అది ఒక్క చట్టాల ఉపసంహరణ మాత్రమే కాదు ఐక్యంగా, దీర్ఘకాలం పోరాడితే పాలకులను వెనక్కి తగ్గించగలమనే విశ్వాసాన్ని రైతాంగంలో నింపింది. అయితే దేశంలో ఒక విరుద్ధ పరిస్థితి ఉంది. దేశానికి ఆహారాన్ని అందిస్తున్న రైతులు, వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదలు దేశ జనాభాలో అత్యధిక భాగంగా ఉన్నప్పటికీ, ప్రభుత్వ విధానాల్లోనూ, మీడియా చర్చల్లోనూ వారికి తగిన స్థానం కనిపించడం లేదు. అని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ఆర్థిక వ్యవస్థను నిర్మించేది ఎవరు దేశానికి ఆహారం పండించేది ఎవరు కానీ వారి గురించి మాట్లాడే వారు లేకుండా పోయారు నేడు పాలకులు వేగవంతమైన ఆర్థిక వృద్ధి, భారీ మౌలిక వసతులు, సాంకేతిక అభివృద్ధి, కార్పొరేట్ పెట్టుబడుల గురించి మాట్లాడుతున్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ అంటున్నారు. కానీ ఈ అభివృద్ధిలో సన్న చిన్న కారు రైతు ఎక్కడ ఉన్నాడు వ్యవసాయ కూలీ ఎక్కడ ఉన్నాడు భూమిలేని పేద ఎక్కడ ఉన్నాడు దళితుడు, ఆదివాసీ, మహిళా కూలీ ఎక్కడ ఉన్నారు






అభివృద్ధి అంటే కొద్దిమందికి సంపద పెరగడం కాదు. ప్రతి కుటుంబానికి భూమి, పని, ఆదాయం, విద్య, వైద్యం, గౌరవప్రదమైన జీవితం లభించడమే నిజమైన అభివృద్ధి అన్నారు. రైతు, కూలీల సమస్యలను కేవలం ఒకో డిమాండ్గా చూడటం సరిపోదు. కనీస మద్దతు ధర, భూమి, కూలి, ఉపాధి, నీరు, విత్తనాలు, రుణాలు ఇవన్నీ ముఖ్యమైన సమస్యలే. కానీ వాటి వెనుక ఉన్న అసలు ప్రశ్నను మనం గుర్తించాలి. దేశాన్ని ఉత్పత్తి చేసే ప్రజలకు దేశ నిర్ణయాల్లో అధికారం కావాలని పిలుపునిచ్చారు. ఉంది. మూడు ప్రధాన సమస్యలుమొదటి కార్పొరేట్ అనుకూల అభివృద్ధి నమూనా గనులు, భారీ ప్రాజెక్టులు, ఆనకట్టలు, పరిశ్రమల పేరుతో భూములు తీసుకోవడం, అడవులను ధ్వంసం చేయడం, ప్రజలను నిర్వాసితులను చేయడం కొనసాగుతోంది. రెండవది వర్గ, కుల, పితృస్వామ్య ఆధిపత్యం. దళితులు, ఆదివాసీలు, మహిళలు, గ్రామీణ పేదలు అనేక రూపాల్లో వివక్షను ఎదుర్కొంటున్నారు. సంక్షేమ పథకాలు అవసరమే అయినప్పటికీ, అవి ప్రజలకు హక్కులు, నిర్ణయాధికారం కల్పించే నిర్మాణాత్మక మార్పులకు ప్రత్యామ్నాయం కావు. మూడవది రైతు, కూలీ ఉద్యమాల్లో ఉన్న విభజనలు, ఐక్యతా లోపాలు. ఈ బలహీనతలను పాలక శక్తులు తమ ప్రయోజనాలకు ఉపయోగించు కుంటున్నాయి. మరి మనం ఏం చేయాలి, మొదటగా గ్రామస్థాయి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలి. పంచాయతీలు, పాఠశాలలు, ఆసుపత్రులు, తాగునీరు, ఉపాధి, స్థానిక అభివృద్ధి వంటి అంశాల్లో రైతు-- కూలీలను క్రియాశీల భాగస్వాములుగా మార్చాలి అన్నారు. అఖిల భారత రైతు కూలీ సంఘం జాతీయ 4వ మహాసభలు జయప్రదం కావాలని దేశంలోని వివిధ రైతు, కూలీ, ఆదివాసీ, మహిళా, విద్యార్థి సంఘాల నాయకులు అభినందన సందేశాలు తెలిపారు. తమిళనాడు రైతు విముక్తి సంఘం తరపున కె. సెల్వరాజ్, మల్కన్‌గిరి జిల్లా ఆదివాసీ సంఘం తరపున సలహాదారు విజయ ఉపాధ్యాయ, ఏ ఐ యు కె ఎస్ తరపున కె. రంగయ్య, కిసాన్ ఏక్తా కేంద్రం తరపున కామ్రేడ్ ప్రవీణ్ కుమార్, ఏ ఐ కె ఎం కె ఎస్ తరపున కె. మోహన్‌రెడ్డి, ఐఎఫ్టియు నుండి కె. శ్రీనివాస్, పి ఓ డబ్ల్యు తరుపున జాతీయ కో-ఆర్డినేటర్ +. ఝాన్సీ పిడిఎసు నుండి జాతీయ కో-ఆర్డినేటర్ మహేష్ తదితరులు మహాసభలు జయప్రదం కావాలని సందేశాలు ఇచ్చారు. ఆహ్వాన సంఘం కార్యదర్శి వేణు సభలు జయప్రదం చేయడానికి సహకరించిన ఖమ్మం ప్రజలకు విప్లవ శ్రేణులకు కృతజ్ఞతలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, ఆదివాసీలు, కార్మికులు, మహిళలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఐక్య పోరాటాలను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని వారు తమ సందేశాల్లో పేర్కొన్నారు. కార్పొరేట్ దోపిడీ, భూస్వామ్య ఆధిపత్యం, నిర్వాసితత్వం, కుల వివక్ష, మహిళలపై అణచివేతకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాల ఐక్యతను మరింత విస్తృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభలో ఏఐకెఎంఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ అసిస్ మిట్టల్ ఉపాధ్యక్షులు సుశాంత్ ఝా, జే.వి. చలపతి రావు, శంభు ప్రసాద్ రామేందర్ సింగ్, బాలచంద్ర సడంగి, మండల వెంకన్న, బిక్షపతి, సుధాకర్, చిట్టి పాటి తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం మిలియన్ సేవలు చిరస్మరణీయం.

- శ్రీ జ్యోతి వృద్ధుల శరణాలయానికి వితరణ.

**కొత్తగూడెం సెప్టెంబర్ 29 మీ వార్త ఆర్ సి:** సమాజంలో ఎంతోమంది ఆప్త మిత్రులు ఆత్మబంధువులు ఉన్న అనాధలుగా మిగిలిపోతూ వృద్ధాప్యంలో శరణాలయాల వెంట వారి శేష జీవితం గడుపుకోవాల్సిన దుస్థితి నానాటికి పెరిగిపోతోంది, ఒకప్పుడు ఇలాంటి సన్నివేశాలు సినిమాలలో మాత్రమే చూసే వారం కానీ నిజజీవితంలో పేరుపొందిన పెద్ద పెద్ద పట్టణాలలో జరుగుతున్న సంఘటనలు చూసాం కానీ సింగరేణి ప్రాంతమైన కొత్తగూడెంలో ఇలాంటి పరిస్థితి రావడం సోచనీయం కూతుర్లు కొడుకులు ఉండి కూడా వృద్ధ ఆశ్రమాలలో జీవనం కొనసాగించడం బాధాకరం తమ పిల్లలు ప్రయోజకులై అవసాన దశలో కొడుకులు కూతుర్లు చూస్తారు అనుకుంటున్నా ఆ తల్లిదండ్రులకు నిరాశ మిగిలిపోతుంది కొత్తగూడెం శ్రీ జ్యోతి పెద్ద ఆశ్రమంలో ఉన్నవారి జీవిత చరమాంక గాధలు ఒక్కొక్క మాదిరిగా ఉన్నాయి ఇదేమైనా అభివృద్ధిలకు మానవతా దృక్పథం కలిగిన మనుషులు మాత్రం ఖచ్చితంగా సహాయ సహకారాలు అందించాలి అందులో భాగంగానే శ్రీ జ్యోతి వృద్ధాశ్రమానికి నిత్యావసర




సరుకుల పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ అఫ్ మిలీనియం అధ్యక్షులు లయన్ బాబురావుదోతి వారి చిన్న కుమారుడు స్వర్గీయ సుజిత్ కుమార్ యొక్క 32వ పుట్టినరోజు సందర్భంగా లేట్ సుజిత్ కుమార్ జ్ఞాపకార్థం స్థానిక జ్యోతి వృద్ధాశ్రమం లో నిత్యావసర సరుకులు వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో క్లబ్ సెక్రటరీ లయన్ నగేష్ పగడాల, లయన్ రాయల శాంతయ్య. డి సి, లయన్ పితాని సత్యనారాయణ డి.జి యం టీ జె టీ కోఆర్డినేట పాల్ గోని విజయవంతం చేశారు.

# ఖమ్మం జిల్లాలో నూతన నాయకత్వాన్ని బలోపేతం చేస్తున్నాం.

- యువజన కాంగ్రెస్ రాష్ట్రస్థాయి వర్క్‌షాప్‌లో ఖమ్మం జిల్లా అధ్యక్షుడు వేజండ్ల సాయికుమార్ వెల్లడి.

**ఖమ్మం సెప్టెంబర్ 29 మీ వార్త ప్రతినిధి:** ఖమ్మం యువజన కాంగ్రెస్‌ను గ్రామస్థాయి నుంచి బలోపేతం చేస్తూ, నూతన యువ నాయకత్వాన్ని తయారు చేయడానికి ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వేజండ్ల సాయి కుమార్ తెలిపారు.యువజన కాంగ్రెస్ రాష్ట్రస్థాయి వర్క్‌షాప్‌లో భాగంగా ఖమ్మం జిల్లాలో గత ఆరు నెలలుగా నిర్వహించిన కార్యకలాపాల నివేదికను యువజన కాంగ్రెస్ జాతీయ ఇన్‌చార్జ్ మనీష్ శర్మ మరియు తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో వేజెండ్ల సాయికుమార్ సమర్పించారు. ఈ సందర్భంగా వేజండ్ల సాయి మాట్లాడుతూ, గత ఆరు నెల్లో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఖమ్మం జిల్లాలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. అదే విధంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటి పరిష్కారం కోసం ప్రజలతో కలిసి పనిచేశామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కూడా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు చురుకుగా పనిచేస్తున్నారని తెలిపారు.రాబోయే రోజుల్లో గ్రామస్థాయి నుంచి



యువజన కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసి, ప్రతి గ్రామంలో యువతను భాగస్వాములను చేస్తూ నూతన నాయకత్వాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నామని సాయికుమార్ వెల్లడించారు. ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ చేపట్టిన కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై సమర్పించిన నివేదికను పరిశీలించిన యువజన కాంగ్రెస్ జాతీయ ఇన్‌చార్జ్ మనీష్ శర్మ, తెలంగాణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి వేజండ్ల సాయి ను అభినందించారు.

# హృదయాన్ని కాపాడుకుంటే ఆరోగ్యకరమైన జీవితం..

- ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు..

**నేలకొండపల్లి సెప్టెంబర్:29 మీ వార్త ఆర్ సి** ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకొని నేలకొండపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక ఎస్సీ బాలికల వసతి గృహంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అర్జున్ గౌతమ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థినులకు గుండె ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ అర్జున్ గౌతమ్ మాట్లాడుతూ.మన శరీరంలోని అత్యంత ముఖ్యమైన అవయవాల్లో హృదయం ఒకటని, నిరంతరం రక్తాన్ని శరీరంలోని అన్ని భాగాలకు అందిస్తూ జీవన ప్రక్రియను కొనసాగిస్తుందని తెలిపారు. హృదయాన్ని ఆరోగ్యంగా కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.

గుండె సంబంధిత వ్యాధులకు ధూమపానం,పొగాకు వినియోగం,అధిక మద్యం సేవించటం అధిక కొవ్వు,ఉప్పు, చక్కెరతో కూడిన ఆహారం,అధిక బరువు,రక్తపోటు, మధుమేహం,అధిక కొలెస్ట్రాల్,శారీరక శ్రమ లేకపోవడం,అధిక మానసిక ఒత్తిడి, తగినంత నిద్ర లేకపోవడం వంటి కారణాలు దోహదం చేస్తాయని వివరించారు.

గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే సమతుల్య ఆహారం తీసుకోవడంతో పాటు ఆకుకూరలు, కూరగాయలు,పండ్లు, పప్పుధాన్యాలు, సంపూర్ణ ధాన్యాలను ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించారు. ప్రతిరోజూ తగినంత శారీరక వ్యాయామం చేయడం,పొగాకు మరియు మద్యపానానికి దూరంగా ఉండటం, రక్తపోటు,రక్తంలో చక్కెర,కొలెస్ట్రాల్ స్థాయిలను ఎప్పటికప్పుడు పరీక్షించుకోవాలని తెలిపారు.



గుండెపోటు లక్షణాలను ఏమాత్రం నిర్లక్ష్యం చేయరాదని డాక్టర్ అర్జున్ గౌతమ్ సూచించారు.ఛాతిలో నొప్పి,బిగుతు, ఒత్తిడిగా అనిపించడం,నొప్పి చేతులు,భుజాలు, మెడ,దవడ లేదా వీపుకు వ్యాపించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది,అకస్మాత్తుగా చెమటలు పట్టడం, వికారం,వాంతులు, తీవ్రమైన బలహీనత, తల తిరగడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలోని వైద్యసేవలను ఆశ్రయించాలని సూచించారు.

హృదయాన్ని కాపాడుకుందాం. కుటుంబాన్ని కాపాడుకుందాం. ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దాం అనే సందేశంతో కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి శ్రీమతి మున్నీసా బేగం, ఆరోగ్య విద్యాధికారి చంద్రశేఖర్,ఆరోగ్య కార్యకర్తలు,ఆశా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాయిగూడెంలో గ్రామాభివృద్ధి ప్రణాళికపై అవగాహన

**నేలకొండపల్లి సెప్టెంబర్:29 మీ వార్త ఆర్ సి** రాయిగూడెం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామాభివృద్ధి ప్రణాళికపై గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, తాగునీరు,వీధి దీపాలు,రహదారులు ఇతర అభివృద్ధి పనులను గుర్తించి వాటిని ప్రాధాన్యత క్రమంలో చేపట్టేందుకు గ్రామాభివృద్ధి ప్రణాళిక ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అధికారులు వివరించారు. గ్రామ ప్రజల అవసరాలు సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని, గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని కార్యక్రమంలో పేర్కొన్నారు.గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ప్రజలు తమ అభిప్రాయాలను తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోయిన వేణు, ఉపసర్పంచ్ ప్రేమ్ కుమార్,వార్డు సభ్యులు కే. రాజబాబు,కోసూరు పానకాలు,తీగ హనుమంతు,దేగల వేణు,పంచాయతీ కార్యదర్శి,విస్తరణ అధికారి,సాంకేతిక సహాయకుడు,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

**గుండె ఆరోగ్యంపై అవగాహన.**

అదేవిధంగా ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా గ్రామ ప్రజలకు గుండె ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరోగ్య విస్తరణ అధికారి,సహాయక నర్సు,ఆశా కార్యకర్తలు ప్రజలకు గుండె



సంబంధిత వ్యాధులపై అవగాహన కల్పించారు. గుండె జబ్బులకు దారితీసే కారణాలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రతిరోజూ శారీరక వ్యాయామం చేయడం, పోషకాహారం తీసుకోవడం,అధిక కొవ్వు పదార్థాలకు దూరంగా ఉండడం, పొగతాగడం, మద్యపానానికి దూరంగా ఉండడం వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించాలని సూచించారు. రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలు ఉన్నవారు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు.

గ్రామాభివృద్ధితో పాటు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన విషయాలపై అవగాహన పొందారు.

## కామేపల్లి లో రూ.80 లక్షలతో నూతన సొసైటీ బిల్డింగ్ నిర్మాణం.

- మహాజన సభ సమావేశంలో చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం.





**కామేపల్లి సెప్టెంబర్ 29 మీ వార్త ప్రతినిధి:** మండల కేంద్రమైన కామేపల్లి లో రూ.80 లక్షల తో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయ నూతన భవనం నిర్మించనున్నట్లు సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం తెలిపారు.భవనం శిథిలావస్థకు చేరడంతో దా నిని తొలగించి నూతన భవనం నిర్మించేందుకు తగు అంచనాలు రూపొందించి ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు.సొసైటీ కార్యాలయం ఆవరణలో మంగళవారం నిర్వహించిన మహాజన సభ సమావేశం లో ఆయన పాల్గొని ప్రసంగించారు.సొసైటీ ద్వారా రైతులకు అందిస్తున్న సేవలను వివరించారు. సొసైటీ సమగ్ర అభివృద్ధికి, రైతులకు మెరుగైన సేవలను అందించి ఆదర్శంగా నిలిపేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు తెలిపారు.బ్యాంకు ద్వారా అందిస్తున్న సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం జమ ఖర్చులు, అంచనా బడ్జెట్, సిబ్బంది జీతభ త్యాలు, నూతన బిల్డింగ్ నిర్మాణ ప్రతిపాదనలను సభా సమావేశంలో ఆమోదించారు.ఈ సమావేశంలో కోపరేటివ్ అసిస్టెంట్ రిజిస్టర్ ఎం. సత్యనారాయణ రెడ్డి, సీఈవో గాదె సత్యనారా యణ, సొసైటీ డైరెక్టర్లు భట్టు పెంట్యా, తుమ్మల పల్లి పెద్ద వీరయ్య, భూక్య జైత్రం,కార్యాలయం సిబ్బంది, రైతులు, రైతు ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్.

**ఖమ్మం సెప్టెంబర్ 29ఎమీ వార్త ప్రతినిధి:** ఖమ్మం నారాయణ పాఠశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి స్టూడెంట్ లెట్ కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.విద్యార్థుల ప్రతిభ,అభ్యసన పురోగతి, భవిష్యత్ లక్ష్యాలను తల్లిదండ్రులతో పంచుకునే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారాయణ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ డైరెక్టర్ రామాదేవి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆమె విద్యార్థులు మరియు తల్లిదండ్రులతో నేరుగా వీడియో కాల్‌లో మాట్లాడి,విద్యార్థుల అభ్యసన విధానం, పురోగతి, లక్ష్యాల గురించి తెలుసుకున్నారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ, తల్లిదండ్రులు వారి అభివృద్ధిలో భాగస్వాములుగా ఉండాలని సూచించారు. అలాగే జి.ఎం గోపాల్ రెడ్డి, ఏ.జి.ఎం రాంకీ,ఆర్ హెడ్ సంగీత, ఆర్.ఐ. క్రాంతి,ఈ కిడ్స్ కో ఆర్డినేటర్ నీలిమ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు తమ అభ్యసన అనుభవాలు, ప్రతిభ, పురోగతి, భవిష్యత్ లక్ష్యాలను తల్లిదండ్రుల సమక్షంలో ప్రదర్శించారు.కార్యక్రమంలో తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని విద్యార్థులను అభినందించారు. కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్, సిబ్బంది సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు.




## అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి: తహశీల్దార్ పి. రాంప్రసాద్

**నేలకొండపల్లి సెప్టెంబర్ 29 మీ వార్త ఆర్ సి:** వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి ఓటరు జాబితాలో అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు తమ పేరును నమోదు చేసుకోవాలని నేలకొండపల్లి తహశీల్దార్ పి. రాంప్రసాద్ సూచించారు. మంగళవారం నేలకొండపల్లి మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి ఓటరు జాబితా తయారీకి అధికారులు ప్రకటన జారీ చేసినట్లు తెలిపారు. 2026 నవంబర్ 1ను అర్హత తేదీగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలో సాధారణ నివాసిగా ఉండి, 2026 నవంబర్ 1 నాటికి కనీసం మూడేళ్లకు ముందు విశ్వవిద్యాలయం నుంచి పట్టా లేదా దానికి సమానమైన విద్యార్హత పొందిన వారు పట్టభద్రుల ఓటరుగా నమోదు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. అర్హత కలిగిన వారు ఫారం 18ను నవంబర్ 6వ తేదీలోపు సమర్పించాలని సూచించారు. దరఖాస్తులను సంబంధిత సహాయ ఎన్నికల నమోదు అధికారులు, నియమిత అధికారుల వద్ద సమర్పించవచ్చని తెలిపారు. అంతర్జాలం ద్వారా కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు.




ఇప్పటికే ఓటరు జాబితాలో పేర్లు ఉన్న పట్టభద్రులు కూడా ఈసారి నిర్ణీత ఫారంలో కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని తహశీల్దార్ సూచించారు.ఓటరు నమోదు కార్యక్రమంపై విస్తృతంగా ప్రచారం నిర్వహించి,అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేర్లను నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో ఉప తహశీల్దార్ కె. నరసింహారావు, మండల రెవెన్యూ పరిశీలకుడు ఆలస్యం మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## చేయూత పెన్షన్ దరఖాస్తులను పరిశీలించిన కామేపల్లి ఎంపీడీవో సోంలాల్ లబ్ధిదారుల గుర్తింపు

**కామేపల్లి, సెప్టెంబర్ 29 మీ వార్త ప్రతినిధి :**





కామేపల్లి మండల పరిధిలోని గరిడేపల్లి, పొన్నెకల్లు, బర్లగూడెం, గోవింద్రాల పంచాయ తీలలో ఎంపీడీవో ధరావత్ సోంలాల్ మంగళవారం ముమ్మరంగా పర్యటించారు. ఈ సందర్భంగా చేయూత పథకం కింద పెన్షన్ కొరకు చేసుకున్న దరఖాస్తులను,అర్హులైన వారిని క్షేత్రస్థాయిలో నిబంధనల మేరకు,పారదర్శకంగా గుర్తించేందుకు పర్యటించారు. ఈ కార్యక్రమంలో ఆయా పంచాయతీ కార్యదర్శులు అజ్మీర రాంబాబు, వసంత, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కొదుమూరి కవితాబోదులరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా కొదుమూరి అంజని 2వ పుట్టినరోజు వేడుకలు

**నేలకొండపల్లి సెప్టెంబర్ 29 మీ వార్త ఆర్ సి**






నేలకొండపల్లి మండల కేంద్రంలో పెండ్యాల నగర్ లో కవితాబోదులరావు గృహంలో కొదుమూరి ప్రదీప్-ఉమల కుమార్తె కొదుమూరి అంజని పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అపరమేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తి హాజరయ్యారు. తదనంతరం ఫౌండేషన్ సభ్యులు కేక్ కటింగ్ చేసి పుట్టినరోజు ఉత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా గుగ్గిళ్ల దివ్యమూర్తి మాట్లాడుతూ పుట్టినరోజు అంటే గతాన్ని గుర్తు చేసుకొని భవిష్యత్తును ఆశతో స్వాగతించే రోజు అని ప్రతి పుట్టినరోజు అందంగా ఆనందంగా అర్థవంతంగా మారాలని, ప్రతి పుట్టినరోజు జీవితానికి ప్రకృతి ఇచ్చే విలువైన బహుమతని, జీవితం ఒక ప్రయాణమైతే అందులో ప్రతి పుట్టిన రోజు ఆ ప్రయాణంలో ఒక మైలురాయని, అంజని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూరేపల్లి జ్ఞానరత్నం, బొడ్డు బాబురావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, బొల్లికొండ పిచ్చయ్య ,నాగరాజు,నాగార్జున, వడ్లమూడి శ్రీనివాసరావు, వసంత, నూర్జహాన్, తదితరులు పాల్గొన్నారు.

## లావుడియా శివ పార్థివ దేహానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు ఎలమద్ది అప్పారావు, మూడు కృష్ణ ప్రసాద్

**కామేపల్లి, సెప్టెంబర్ 29 మీ వార్త ప్రతినిధి :**



కామేపల్లి మండలం కొమ్మినేపల్లి పంచాయతీ పరిధిలోని చాకలి మాన్య తండా లో లావుడియా రామా తండ్రి శివ మృతి చెందారు.మంగళవారం శివ మృతదేహంపై బిఆర్ఎస్ నాయకులు యలమద్ది అప్పారావు, మూడు కృష్ణ ప్రసాద్ నాయక్, ఆదూరి ప్రసాద్ పూలమాలలు నివాళులర్పించారు.శివ మృతి పట్ల విచారాన్ని వ్యక్తం చేశారు.బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమం లో నాయకులు అంబడి పూడి వెంకటేశ్వర్లు, పసుమర్తి సత్యనారాయణ, ధర్మసోత్ కిషన్, ధరావత్ నాగేశ్వరరావు, అయితనబోయిన వీరభద్రం,ధరావత్ వస్రం, సైదా,శంకర్,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పండితాపురం లో పలువురిని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు మూడు కృష్ణ ప్రసాద్, ఎలమద్ది అప్పారావు

**కామేపల్లి, సెప్టెంబర్ 29 మీ వార్త ప్రతినిధి :**



కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో పలువురి కుటుంబాలను బిఆర్ఎస్ పార్టీ నాయ కులు మంగళవారం పరామర్శించారు. కొండాయి గూడెం సొసైటీ డైరెక్టర్ బొమ్మగాని సైదులు, కొమ్మిని పుల్లమ్మ అనారోగ్యానికి గురికావడంతో వారిని పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.త్వరితగతిన ఆరోగ్యవంతంగా కోలుకోవాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు .అధైర్య పడొద్దు అని అండగా ఉంటామన్నారు. ఈ పరామర్శ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయ కులు మూడు కృష్ణ ప్రసాద్ నాయక్,ఎలమద్ది అప్పారావు,ఆదూరి ప్రసాద్, అంబడిపూడి వెంకటేశ్వర్లు, ధర్మసత్ కిషన్,ధరావత్ నాగేశ్వరరావు,పసుమర్తి సత్యనారాయణ, ఐతనబోయిన వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి మహిళల వ్యాపార విజయాలు ఆదర్శనీయం!

- తహసీల్దార్ కార్యాలయంలో స్త్రీశక్తి జిరాక్స్, టీ స్టాల్‌ను సందర్శించిన 5 రాష్ట్రాల అధ్యయన బృందం
- దివ్యాంగులైనా ఆత్మవిశ్వాసంతో స్వయం ఉపాధి.. స్ఫూర్తిదాయకమన్న అధికారులు
- యూనిట్ ఏర్పాటుకు కృషి చేసిన ఏపీఎం సురేంద్రబాబుకు ప్రత్యేక అభినందనలు

**నేలకొండపల్లి సెప్టెంబర్ 29 మీ వార్త ఆర్ సి**







నేలకొండపల్లి మండల కేంద్రంలో స్వయం సహాయక సంఘాల మహిళలు వంటింటికే పరిమితం కాకుండా, వినూత్న వ్యాపారాలతో ఆర్థిక స్వావలంబన సాధించడం అభినందనీయమని హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రతినిధులు కొనియాడారు. ఎన్‌ఐఆర్‌డీలో శిక్షణ పొందుతున్న త్రిపుర, నాగాలాండ్, మహారాష్ట్ర, అసోం, మిజోరం రాష్ట్రాలకు చెందిన అధికారుల అధ్యయన బృందం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మంగళవారం ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలంలో పర్యటించింది. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో అమలవుతున్న వన్ స్టాప్ ఫెసిలిటీ కార్యక్రమం ద్వారా మహిళలు నెలకొల్పిన పలు సూక్ష్మ వ్యాపార యూనిట్లను వేడుకలు, వివాహాలకు ఏర్పాటు చేసే సౌండ్ సిస్టం, డెకరేషన్ యూనిట్, అత్యాధునిక డిజైన్లతో కూడిన బొటిక్ యూనిట్, మహిళలు నడుపుతున్న కర్రీ పాయింట్స్, హోటల్ నిర్వహణ, ఆధునిక మార్కెట్ అవసరాలకు తగ్గ హెర్బల్ ప్రొడక్ట్స్, స్కిన్ కేర్ యూనిట్లను సందర్శించారు.

ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో స్త్రీ శక్తి టీస్టాల్, తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో స్త్రీశక్తి జిరాక్స్ కేంద్రాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్న దివ్యాంగ దంపతులు పగిడికత్తుల సుమలత, జానకిరామ్‌లను ఎన్‌ఐఆర్‌డీ బృందం ప్రత్యేకంగా అభినందించింది. వైకల్యాన్ని చూసి కుంగిపోకుండా, ప్రభుత్వ సహకారంతో కంప్యూటర్, ప్రింటింగ్, జిరాక్స్ సేవలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చి సొంత కాళ్లపై నిలబడటం ఎంతో గర్వకారణమని అధికారులు కొనియాడారు. వారి పనితీరు, కార్యాలయానికి వచ్చే ప్రజలకు అందిస్తున్న వేగవంతమైన సేవలను అడిగి తెలుసుకుని అభినందనలు తెలిపారు. దివ్యాంగులైన ఈ దంపతులను గుర్తించి, వారిలో మనోధైర్యాన్ని నింపి, తహసీల్దార్ కార్యాలయం వంటి కీలక ప్రాంతంలో ఈ స్త్రీశక్తి జిరాక్స్, టీ స్టాల్ యూనిట్లు మంజూరు చేయించి గ్రౌండింగ్ చేయడంలో స్థానిక ఏపీఎం సురేంద్రబాబు చూపిన చొరవ, నిబద్ధతను ఎన్‌ఐఆర్‌డీ ప్రతినిధులు, సెర్ప్ ఉన్నతాధికారులు ప్రత్యేకంగా ప్రశంసించారు. అట్టడుగు వర్గాలకు నిజమైన సాధికారత కల్పించడంలో ఇటువంటి క్షేత్రస్థాయి అధికారుల కృషి ఎంతో ఆదర్శనీయమని పేర్కొన్నారు.

అనంతరం మండల సమాఖ్య కార్యాలయంలో సభ్యులతో ముఖాముఖి నిర్వహించారు. వన్ స్టాప్ ఫెసిలిటీ మోడల్ ద్వారా గ్రామాల్లో జీవనోపాధి అవకాశాలు ఎలా మెరుగుపడ్డాయో మండల సమైక్య సభ్యులు ప్రతినిధులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ ప్రాజెక్ట్ మేనేజర్ రాము, డీపీఎం శ్రీనివాస్, ఏపీఎం సురేంద్రబాబు, బీటీసీ సాయి మనోజ్, సీసీలు, బీడీఎస్పీలు, మెంటర్లు, వన్ స్టాప్ ఫెసిలిటీ అకౌంటెంట్లు, మండల సమాఖ్య కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# 'ప్రతిపక్షాలు విచ్ఛిన్నకర రాజకీయాలు మానుకోండి'



**రాజన్న సిరిసిల్ల:** రాష్ట్రంలో ఆర్థిక భారం ఉన్నప్పటికీ ప్రజలపై ఒక్క రూపాయి పన్నుల భారం వేయకుండా ప్రజాపాలన ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని పరుగులు తీయిస్తోందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఈ నెల 30వ తేదీన ముఖ్యమంత్రి సిరిసిల్లకు రానున్న నేపథ్యంలో, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి "ఛలో సిరిసిల్ల" ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ?రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, విజయ రమణారావు, వేముల వీరేశం, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, డీసీసీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, కేకే మహేందర్ రెడ్డిలతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో గడిచిన 33 నెలలుగా తెలంగాణలో ప్రజాపాలన సాగుతోంది. ఇచ్చిన మాట ప్రకారం రైతాంగం, చేనేత-కార్మికులు, విద్యార్థుల సంక్షేమానికి, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.?ప్రతిపక్షాల కుళ్ళు రాజకీయం: రాష్ట్రంలో బీఆర్ఎస్ నేతలు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సింది పోయి విచ్ఛిన్నకర విధానాలను అవలంబిస్తున్నారని మంత్రి మండిపడ్డారు. వర్షాలు పడకపోయినా, ఎల్ నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఏర్పడినా, సంక్షేమ పథకాలపై కోర్టు స్టే వచ్చినా సంతోషపడే నీచమైన రాజకీయ సంస్కృతి బీఆర్ఎస్ ది అని విమర్శించారు. వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పుడు అందరూ కలిసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రాష్ట్రానికి నిధులు తీసుకురావాల్సి ఉండగా, ప్రతిపక్షాలు దానిపై కూడా చవకబారు రాజకీయం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. ప్రజలు, ప్రభుత్వం పూజలు చేస్తూ పాజిటివ్‌గా ముందుకు వెళ్తుంటే, ప్రతిపక్షాలు మాత్రం నెగిటివ్ ఆలోచనలతో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతిపక్షాలకు జ్ఞానోదయం కలిగించేలా, రాష్ట్రాభివృద్ధికి దిశానిర్దేశం చేసేలా ముఖ్యమంత్రి సిరిసిల్ల వేదిక నుంచే ఒక బలమైన సందేశాన్ని ఇవ్వనున్నారని తెలిపారు. సీఎం రాకతో బీఆర్ఎస్ పార్టీలో భవిష్యత్తు ఆందోళన స్పష్టంగా కనిపిస్తోందన్నారు. పన్నుల భారం లేకుండా సంక్షేమ ఫలాలు:విద్యుత్ ఛార్జీలు కానీ, ఇతర ఏ విధమైన పన్నుల భారం ప్రజలపై వేయకుండానే సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని వివరించారు. గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలను కొనసాగిస్తూనే కొత్త పథకాలను తీసుకొచ్చామని గుర్తుచేశారు. విధ్వంసకర రాజకీయాలు స్వస్తి చెప్పి, బాధ్యతగల ప్రతిపక్షంగా తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని, తమ ప్రవర్తనను మార్చుకోవాలని ఆకాంక్షిస్తూ ఈ "ఛలో సిరిసిల్ల" కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు ప్రజాప్రతినిధులు వెల్లడించారు.

# కవిత ఓటు ఎవరికి చేటు



**హైదరాబాద్ :** తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత తెలంగాణలో జరిగే అన్ని ఎన్నికలలో పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారు. కవిత పోటీ చేయడం వల్ల ఏ పార్టీకి లాభం? ఎవరికి నష్టం? అసలు కవిత పార్టీ అనుకున్న స్థాయిలో ఓట్లను సాధిస్తుందా? అన్న దానిపైన ప్రస్తుతం చర్చ జరుగుతుంది. త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ, తర్వాత జరగనున్న ఖైరతాబాద్ ఉప ఎన్నికల్లోనూ తెలంగాణ రక్షణ సేన అభ్యర్థులు బరిలో ఉంటారని కవిత ప్రకటించారు. దీంతో ఎవరి ఓట్లకు గండి కొట్టనున్నారన్న హాట్ టాపిక్ ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో నడుస్తుంది. కల్వకుంట్ల కవిత తన సరికొత్త రాజకీయ ప్రయాణంలో 'సామాజిక తెలంగాణ' సాధించడమే తన ప్రధాన లక్ష్యం అని ప్రకటించారు. బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చిన తర్వాత, ఆమె తెలంగాణ రక్షణ పేరుతో సరికొత్త రాజకీయ పార్టీని స్థాపించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆశించిన ఆశయాలు నెరవేరలేదని, భౌగోళిక తెలంగాణ సిద్ధించినప్పటికీ సామాజిక తెలంగాణ ఇంకా సాకారం కాలేదని ఆమె పేర్కొన్నారు.ఆమె తన కొత్త పార్టీ ద్వారా ఎన్నికల్లో పోటీ చేసి ఏమి చేయాలనుకుంటున్నారనే దానికి సంబంధించిన ముఖ్యమైన ఐదు గ్యారెంటీలు కూడా ప్రకటించారు. ప్రైవేట్ స్కూళ్లలో సైతం నాణ్యమైన, ఉచిత విద్యను అందించడం. దీర్ఘకాలిక వ్యాధులతో సహా అన్ని రకాల రోగాలకు పూర్తి ఉచిత వైద్య సౌకర్యాలు కల్పించడం. యువతలో స్వయం ఉపాధి, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి స్టార్టప్‌లకు తగిన నిధులు అందించడం. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో రైతులకు ప్రత్యేక సహాయక డెస్కులను ఏర్పాటు చేసి, 'రైతే రాజు' అనే నినాదాన్ని నిజం చేయడం.వెనుకబడిన తరగతులకు, మహిళలకు, యువతకు రాజకీయంగా, సామాజికంగా సమాన అవకాశాలు కల్పించడం వంటి నినాదాలతో ఎన్నికలకు కవిత పార్టీ వెళ్లనుంది.. ఆమె నాయకత్వంలోని పార్టీ రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు, స్థానిక సంస్థలు, ఉప ఎన్నికలతో పాటు 2029 సార్వత్రిక ఎన్నికల్లోనూ పూర్తిస్థాయిలో పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 4 లక్షల ఉద్యోగాలను సృష్టించడం తమ లక్ష్యమని ప్రకటించారు గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు మరియు ఖైరతాబాద్ ఉప ఎన్నికల వంటి స్థానిక పోరులో అభ్యర్థులను నిలబెట్టడం ద్వారా ప్రజాక్షేత్రంలో తమ పట్టును బలోపేతం చేసుకోవాలని భావిస్తున్నారు.రాష్ట్ర హక్కుల పోరాటం: కేంద్ర-రాష్ట్ర సంబంధాల్లో రాష్ట్రాలకు సమాన అధికారాలు ఉండాలని, ప్రజాస్వామ్య ఫ్రంట్‌గా ఏర్పడి ప్రజల నిజమైన ఆకాంక్షల కోసం పోరాడాలని కవిత లక్ష్యంగా పెట్టుకున్నారు. తమ అభ్యర్థులు ఖచ్చితంగా బరిలో ఉంటారని, అయితే ఎన్నికల్లో గెలుపోటములను పక్కన పెట్టి బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలకు వ్యతిరేకంగా తాను ప్రచారంలో పాల్గొంటానని చెప్పారు. మరొకవైపు తన కుటుంబ ఆస్తుల వివరాలను ప్రతి ఏడాది ప్రకటించాలని కవిత నిర్ణయించుకోవడం మరొక విశేషం. మొత్తం మీద ఎవరి ఓట్లకు కవిత గండి కొడతారన్నది రానున్న కాలంలో తేలనుంది

## కేటీఆర్ హయాంలో దళితులకు అన్యాయం

**రాజన్న సిరిసిల్ల:** సిరిసిల్ల నియోజకవర్గంలో దళితులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమాన్ని స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి కేటీఆర్ ఏనాడు పట్టించుకోలేదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ఈ నెల 30న సిరిసిల్లలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాదయాత్ర, భారీ బహిరంగ సభ ఏర్పాట్లను మంగళవారం పరిశీలించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ? 2014 నుంచి 2023 వరకు పదేళ్ల పాటు మంత్రిగా పనిచేసిన కేటీఆర్ సిరిసిల్లను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని భావించామని, కానీ క్షేత్రస్థాయి పరిస్థితి వేరుగా ఉందన్నారు. ముఖ్యమంత్రి సభ ఏర్పాట్ల నిమిత్తం గడిచిన వారం రోజులుగా సిరిసిల్లలో పర్యటిస్తుంటే తమ సమస్యలు పరిష్కరించాలంటూ పెద్ద సంఖ్యలో ప్రజలు వచ్చి విజ్ఞప్తులు చేస్తున్నారని తెలిపారు.?ముఖ్యంగా దళితులు, బడుగు బలహీన వర్గాల సమస్యలపై కేటీఆర్‌కు ఎలాంటి చిత్తశుద్ధి లేదని స్థానిక సంఘటనలు స్పష్టం చేస్తున్నాయని ఆరోపించారు. సిరిసిల్లలో కరకట్ట నిర్మాణంతో పాటు సీవరేజ్ ప్లాంట్ నిర్మాణం వల్ల దళితులకు కేటాయించిన దాదాపు 300 ఎకరాల అసైన్డ్ భూములు సాగుకు నోచుకోకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో అర్హులకు సంక్షేమ పథకాలు అందకపోవడంతోనే, నేడు ప్రజలు తమ వద్దకు వచ్చి దరఖాస్తులు ఇస్తున్నారని పేర్కొన్నారు.